శనివారం 13
డిసెంబర్ 2014
సూర్య

# 17న అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలు

సోమాజిగూడ, మేజర్‌న్యూస్ : అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యం లో ఈనెల 17న కృష్ణాజిల్లా గుడివాడలోని ఏ ఎన్ ఆర్ కళాశాలలో అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఉపాధ్యక్షులు రవి కొండబోలుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ అక్కినేని జీవితం యువతకు స్ఫూర్తికావాలన్న లక్ష్యంతో అత్యంత వైభవోపేతంగా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సీయం నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరిస్తార ని తెలిపారు. వీటితో పాటు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తీర్చిదిద్దిన అక్కినేని విగ్రహావిష్కరణతో పాటు అక్కినేని వైబ్‌సైట్ ఆవిష్కరణ, ప్రత్యేక సంచికలను ఇదే వేదికపై ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిది విభాగాల్లో ఎంపిక చేసిన వారికి ఈ అవార్డులను అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల్లో అక్కినేని కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరౌతున్నట్లు ప్రసాద్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి శారద ఆకునూరి, డైరెక్టర్ మురళీ వెన్నం తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని అంతర్జాతీయ పురస్కర గ్రహీతలు వీరే....

వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పద్మభూషన్ డాక్టర్ కే. వరప్రసాద్ రెడ్డి (శాస్త్ర, సాంకేతిక రంగం), జస్టిస్ ఎస్. పర్వతరావు (చట్టం, న్యాయం), ఐపీఎస్ అధికారి సంపత్‌కుమార్ (పౌరసేవలు), యం.ఎస్. రాజు (విద్యారంగం) దర్శకేంద్రుడు కే. రఘువేంద్రరావు (సినిమా), డాక్టర్ వంశీ రామరాజు (సామాజిక సేవ), గుమ్మడి గోపాలకృష్ణ (రంగస్థలం), డాక్టర్ గోపిచంద్ మన్నం (వైద్యరంగం), జ్యోతి సురేఖ (యువత-క్రీడారంగం)లను అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు తోటకూర ప్రసాద్ తెలిపారు.

